RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 29 ఆగస్టు 2025 quicktodaynews.com





## ఆడిటింగ్ పేరుతో మహిళా సంఘాలను మోసం

**మేడిపల్లి, ఆగస్టు28 (క్విక్ టుడే న్యూస్):**



మేడ్చల్ జిల్లాలో ఉన్న మున్సిపాలిటీ లో ఎన్నడు లేని విధంగా ఎస్ హెచ్‌జీ లు డ్వాక్రా సంఘాలకు ఆడిట్లు నిర్వహిస్తున్నారు. ఈ మున్సిపాలిటీలకు టీఎంసీ (టౌన్ మెషిన్ కోఆర్డినేటర్ ) అనిల్ కుమార్ (పీడీ) ఆధ్వర్యంలో ఆడిట్లు చేపిస్తున్నారు. ఈ ఆడిట్లను సీఆర్‌పీల ద్వారా చేయించి ఎస్‌హెచ్‌జీ ( డ్వాక్రా ) సభ్యుల దగ్గరి నుంచి దాదాపు రూ.2 వేల నుంచి రూ. 3వేల చొప్పున వసూలు చేస్తున్నారని సమాచారం. ఇటీవల జవహర్ నగర్, తూంకుంట మరికొన్ని మున్సిపాల్టీలలో ఇంకా కొన్ని చోట్ల ఆడిట్లో నిర్వహించి డబ్బులు వసూలు చేసినట్టు తేలింది. దీనికి సంబంధించి ఎలాంటి సర్కులర్ మెప్మా (ఎంఈపీఎంఏ) ప్రధాన కార్యాలయం నుంచి లేదా సీడీఎంఏ నుంచి ఎటువంటి రాకుండానే ప్రైవేటుగా ఆడిటింగ్ పేరుతో మహిళల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### భారీ వర్షా ల దృష్ట్యా అనవసరంగా బయటికి రావద్దు..

## ప్రమాదాల బారిన పడవద్దు

### ఎస్సై జి.ఉపేందర్

**తొర్రూర్ ఆగస్టు28 (క్విక్ టుడే న్యూస్):**



వాతావరణ సూచన మేరకు జిల్లాలో రానున్న మూడు రోజులపాటు భారీ వర్ష సూచన ఉన్నా నేపథ్యంలో ప్రజలెవరు కూడా చేపల వేటకు వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని,ప్రమాదాల బారిన పడవద్దని ఎస్సై జి.ఉపేందర్ సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వార్డులలో గాని గ్రామాలలో గాని శిథిలా వస్థలో ఉన్న భవనాలను ఖాళీ చేసి ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని, ఎలాంటి పశుసంపద,ప్రాణ నష్టం,ఆస్తి నష్టం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పోలీసు వారి సూచనలు పాటించి ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. వర్షాభావం వల్ల నేలంతా తడితో ఉండటంవల్ల గణేష్ మండపాల వద్ద కరెంటు విషయంలో ఏర్పాట్ల విషయంలో చిన్నపిల్లలు పెద్దలు తగు జాగ్రత్తలు పాటించి ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని గణేష్ ఉత్సవ నిర్వాహక కమిటీలను ప్రజలను కోరారు.పట్టణంలో వర్ష సూచనలపై సోషల్ మీడియా సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించి స్థానిక వాట్సప్ గ్రూపుల ద్వారా సమాచారం అందించి ప్రజలను అప్రమత్తత చేయాలని కోరారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**మిర్యాలగూడ, ఆగష్టు 28 (క్విక్ టుడే న్యూస్):**

మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయం ముందు రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ధర్నా



నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన, రైతులకు ఇవ్వవలసిన యూరియా ఇప్పటివరకు సరిపడా ఇవ్వనందున, రైతులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రైతులు వరి నాటు వేసిన 20 రోజులకే యూరియా చల్లాలి, కానీ నాటు వేసి 25 రోజుల నుండి 30 రోజులు గడుస్తున్న కూడా రైతులకు యూరియా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో సహకార సంఘాల ద్వారా యూరియా తగినంత రాక, రైతులు గంటల తరబడి వరస క్రమంలో నిలబడిన, ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున ఇస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా ఎంత అవసరమైతే అంతా రైతులకు ఇవ్వాలని, రైతులు నానా తంతాలుపడి వరి నాట్లు వేసుకుంటే, కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో కాలయాపన చేస్తుందని, గత ప్రభుత్వంలో ఎన్నడూ కూడా యూరియా కొరత లేదని, కావాలని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టించి, రాష్ట్ర ప్రభుత్వం మీద మోపుతుంది. రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఒకరి పై ఒకరు ఆరోపణలు తచేసుకోకుండా, ఇటు కేంద్రం ప్రభుత్వం, అటు రాష్ట్ర ప్రభుత్వం ఇరు ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోరినట్లు అయితే యుద్ధ ప్రాతిపదిక పైన యూరియా తెప్పించి, రైతులకు అందించాలని అన్నారు. ధర్నాలో



పాల్గొన్నవారు రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ఎర్రబోతు పద్మ, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న, పెల్లి రామలింగం, ఏఐటీయూసీ జిల్లాఉపాధ్యక్షులు ఎం.డి సయ్యద్, దామరచర్ల మండల పార్టీ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, మందడి కృష్ణారెడ్డి, రామ లింగయ్య, వెంకట నారాయణ, బుచ్చిబాబు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ నెత్తుటి మరకలకు 25 ఏళ్లు

**మిర్యాలగూడ, ఆగష్టు 28 (క్విక్ టుడే న్యూస్):**

2000వ సంవత్సరం ఆగస్టు 28వ తేదీ న హైదరాబాద్ లోని బషీర్బాగ్ నెత్తుటి మరకలకు 25 ఏళ్ల, రామకృష్ణ బాలస్వామి, విష్ణువర్ధనం, అనేక మంది పై గురిపెట్టి కాల్చిన కాల్పులకు మృతి చెంది ఆరని రక్తంతో బషీర్బాగ్ నెత్తుటి మరకలకు 25 ఏళ్లు, బషీర్బాగ్ కాల్పుల్లో చనిపోయిన మహనీయుల ఆశయ సాధన కోసం, సిపిఎం, ఎంసిపిఐయు, సిపిఐ వామపక్ష పార్టీలు నిరంతరం పోరాడుతూనే ఉన్నాయి. మిర్యాలగూడలో వాము పక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల 25వ వర్ధంతి సభ సిపిఎం ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఎంసిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, సిపిఐ కౌన్సిల్ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, పద్మక్క, గోవర్ధన, అరుణ, జగదీష్ రెడ్డి, గౌతంరెడ్డి, ఎంసీపీ(యూ) నాయకులు వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి, ధరావత్ మోహన్ నాయక్, మల్లేష్, మౌనిక, కిరణ్, సిపిఐ నాయకులు యం.డి సయ్యద్, కనకయ్య, పద్మ, గువ్వల మట్టయ్య, వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి





### వరదనష్ట బాధితులకు తక్షణ సాయం అందించాలి

### పునరావాస బాధితులను పరామర్శించిన ఎంపీ రఘునందన్

**మెదక్, ఆగస్టు28 (క్విక్ టుడే న్యూస్):**



వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన వారిని కూడా ఆదుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు తోణం చేపట్టాలన్నారు. మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు-చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోచారంలో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. ఆ ఒక్క సబ్ స్టేషన్ పునరుద్ధరించాలంటేనే రూ.3 కోట్లు- ఖర్చవుతాయి. రహదారులు కొట్టుకుపోయాయి, అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామస్థులు బాధపడుతున్నారు. రామాయంపేట- సిద్దిపేట మధ్య జాతీయ రహదారిలో నందిగామ వద్ద పాత బ్రిడ్జినే జాతీయ రహదారికి అనుసంధానించడం వల్ల అది దెబ్బతిని రాకపోకలకు ఆటంకమేర్పడిరది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.